# కో అంటే కోటి (కష్టాల్)

సూరేపల్లి విజయ

కోటి పూర్తి పేరు కోటేశ్వర్రావ్. ఇంటి పేరు కోదండం. అతని చిరకాల వాంఛ కోటి రూపాయలు సంపాదించడం. బద్ధకం... ఊహ తెలిసేక అలవాటు చేసుకున్నాడు. ఉద్యోగం చేయడం రిటైరయ్యే వరకూ వేచి చూసి, ఆ తర్వాత పి.ఎఫ్. గ్రాట్యుటీ అన్నీ కలిపినా ఏ అయిదారు లక్షల్లో మించవు. వ్యాపారం చేయాలంటే పెట్టుబడి కావాలి. లాభనష్టాలుంటాయి. ఇదంతా వర్కవుట్ అయ్యే పని కాదు. దీనికి ఒకే ఒక పరిష్కారం...

కోటి రూపాయలు సంపాదించడం. అందుకు వున్న ఒకే ఒక థాట్-బ్యాంకు దోపిడీ. ఈ మధ్య తరచూ పేపర్లలలో బ్యాంకు దోపిడీ వార్తలు చూస్తూనే ఉన్నా డు. ఎంచక్కా ఒక్కసారి కష్టపడితే, కోటి రూపాయలకు కన్నం వేస్తే. కో అంటే కొండ మీది కోతి వస్తుంది. తన జీవితంలో సైకిల్ కూడా ఎక్కి తొక్కలేదు. అదే కోటి రూపాయలొస్తే.. హాయిగా ఓ ఫోర్ వీలర్ కొనుక్కోవచ్చు జ్యోతిష్కుడు కూడా తనకు వాహనయోగం ఉందని చెప్పాడు.

ఇన్ని రకాల పైత్యాలోచనలు వున్న కోటి చివరాఖరికి ఓ నిర్ణయానికి వచ్చాడు. కోటి రూపాయలున్న బ్యాంకుకు కన్నం వేయాలని.. వెంటనే బ్యాంకుల లిస్టొకటి తయారు చేసుకున్నాడు. బేసిగ్గా కోటి విలన్ టైప్ క్యారెక్టర్ కాదు కనుక. ఈ మధ్యే బోర్డు తిప్పేసిన, ప్రజల నెత్తిన శఠగోపం పెట్టిన బ్యాంకుల గురించి ఆరా తీసి, అలాంటి టైప్ బ్యాంకొకటి ఎంచుకున్నాడు. త్వరలో ఆ బ్యాంకు బోర్డు కోటి రూపాయలతో తిప్పేయబోతున్న స్మెల్ పసిగట్టాడు.

ఆ బ్యాంకుకు కన్నం వేశాడు. ఒక్కడే ఎలా దోపిడీ చేశాడు? ఈజిట్ పాజిబుల్? లాంటి క్వశ్చన్లు అడగొద్దు. నగరం నడిబొడ్డునే తాపీగా సొరంగాలు తవ్వుతూ ఇన్స్టాల్‌మెంట్లలో దొంగతనాలు జరిగిపోతుంటే అదీ పెద్ద కష్టం కానే కాదని గమనించాలి.

ఎట్టకేలకు కోదండం కోటేశ్వర్రావ్ కోటి రూపాయలు సంపాదించాడు. దొంగతనం చేసాడు. అదిగో కథ అక్కడ్నుంచే మొదలవుతుంది. అన్నట్టు కోటికీ సెంటిమెంట్. అదే కెకె. అంటే కోదండం కోటేశ్వర్రావ్... కోటి రూపాయలు ఇక కథలోకి వెళ్దాం.

000

అదే సినిమా అయితే వెంటనే మామూలు ముతక దుస్తుల్లో వున్నతను, ఏ స్విట్జర్లాండ్‌లోనో ప్రత్యక్షమై వందమంది విదేశీ అమ్మాయిలు (డాన్సర్లు, లేదా జూనియర్ ఆర్టిస్టులు) తనను కసాబిసా నలిపేస్తుండగా. ఓ డ్యూయెట్ లేదా సోలో వేసుకునేవాడు. కోటి రూపాయల ఏక్ బ్యాగ్ బరువుగా కాక సమ్మగా అమ్మాయి గుండెలంత వెచ్చగా తన వీపున తగులుతుండగా అనుకున్నాడు కోటి.

అప్పటికే బక్రా బ్యాంకులో కోటి రూపాయలు గల్లంతయ్యాయన్న వార్త పత్రికల్లో గుమ్మడికాయంత అక్షరాల్లో వచ్చేసింది. టీవీ ఛానెల్స్ పది నిమిషాల కోసారి స్క్రోలింగ్‌లో చూపిస్తున్నాయి. ప్చ్.. ఇలాంటి విషయాల్లో తనకు పబ్లిసిటీ రాదు కదా.. అని వాపోయాడు కోటి. అదిగో అప్పట్నుంచీ, అక్కడ్నుంచి కోటికి కోటి రూపాయలు కోటి కష్టాల్ మొదలయ్యాయి.

000

పోలీస్ విజిల్స్ విని ఒక్కసారిగా కంగారు పడ్డాడు. చెత్త కుండీ పక్కనే నక్కి నక్కి కూచునే నిద్ర పోతున్న కోటి. ఎక్కడో మళ్లీ పోలీస్ విజిల్స్ వినిపించాయి. రోజూ పార్క్‌లో హాయిగా పడుకునేవాడు. పెట్రోలింగ్ వ్యానులు వెళ్తుంటే తమాషాగా చూసేవాడు. కానీ ఇప్పుడట్లా కాదు. ఎక్కడ తన కోసమే తిరుగుతున్నారేమోనన్న భయం!

అప్పుడే బ్యాంకుకు కన్నం వేసి ఒకరోజు దాటింది. పరుగెత్తడం, భయపడ్డం, టెన్షన్ పడ్డంతో ఆకలి కూడా మరిచిపోయాడు. మెల్లమెల్లగా కడుపులో ఆకలి సోకుతోంది. వీపుకు కోటి రూపాయలు తగులుతున్నాయి. ముక్కుకి చెత్త కుండీ కంపు తాకుతోంది.

ఛీ... ఛీ.. కోటి రూపాయలు పెట్టుకొని కుప్ప తొట్టి పక్కన వుండాల్సిన ఖర్మ తనకేమిటి? ఏ ఫైవ్ స్టార్ హోటల్ లోనో, ఏ కార్నర్ ఎగ్జిక్యూటివ్ సూట్లోనో వుండాల్సిన క్యారెక్టర్ తనది. అనుకున్నాడు. వెంటనే లేచి రోడ్డు మీదికి వచ్చాడు అతని అడుగులు ఫైవ్ స్టార్ హోటల్ వైపుగా కదులుతున్నాయి.

000

"వ్హాట్?" రిసెప్షనిస్ట్ కోటి వంక కోటి అనుమానాలతో లుక్కేస్తూ, ఎక్స్‌ప్రెషనిచ్చి అడిగింది.

"ఎగ్జిక్యూటివ్ సూట్.. అదీ కార్నర్‌లో.. ఏం అద్దెకివ్వరా?" అడిగి నాలిక్కర్చుకున్నాడు. తను ఇంటిని అద్దెకు అడిగినట్టుగా హోటల్ సూట్‌ని అద్దెకు అడగడమేమిటి?

ఆ రిసెప్షనిస్టు అర్ధరాత్రి. మాసిన బట్టలతో వచ్చిన కోటి వైపు చూసి, "క్యాషా.. క్రెడిట్.. ఐ మీన్ క్రెడిట్ కార్డా?" అడిగింది.

"క్యాష్.. ఓన్లీ క్యాష్" చెప్పాడు విలాసంగా కోటి.

"క్యాషా... ఏ బ్యాంకుకైనా కన్నం వేసి తెచ్చారా?" స్వగతంగా అనుకున్నట్టు పైకే అనేసింది రిసెప్షనిస్టు.


ఉలిక్కిపడ్డాడు కోటి. ఆమె క్యాజువల్‌గా అన్నా తన గురించి తెలిసి అన్నదేమోనన్న భయం వేసింది. తప్పుచేస్తే సెల్ఫ్ డౌట్లు కామన్ కదా!

తను ఈ హోటల్‌లో ఉంటే.. తనలా సూట్‌లోకి వెళ్లగానే రిసెప్షనిస్టు పోలీసులకు ఫోన్ చేస్తే? ఎన్ని తెలుగు సినిమాల్లో చూడ్లేదు తను? అయ్యో.. తనిక్కడ ఉండొద్దు. అలా డిసైడైపోయి, వెంటనే రిసెప్షనిస్టు మొహం కూడా చూడకుండా వడి వడిగా బయటకు నడిచాడు, ఆ అర్ధరాత్రి కోటి.

000

రైల్వే స్టేషన్‌లో పంపు నీళ్లు తాగుతు

## శ్రీదుర్గాదేవీకవచమ్



శ్రుణు దేవి ప్రవక్ష్యామి కవచమ్ సర్వసిద్ధిదమ్
పఠిత్వా పాఠయిత్వా చ నరో ముచ్యేత సఙ్కటాత్॥
అజ్ఞాత్వా కవచమ్ దేవి దుర్గామన్త్రమ్ చ యో జపేత్
న నాప్నోతి ఫలమ్ తస్య పరమ్ చ నరకమ్ వ్రజేత్॥
ఉమాదేవీ శిరః పాతు లలాటే శూలధారిణీ
చక్షుషీ ఖేచరీ పాతు కర్ణౌ చత్వరవాసినీ॥
సుగన్ధా నాసికే పాతు వదనమ్ సర్వధారిణీ
జిహ్వామ్ చ చణ్డికా దేవీ గ్రీవామ్ సౌభద్రికా తథా॥
అశోకవాసినీ చేతో ద్వౌ బాహూ వజ్రధారిణీ
హృదయమ్ లలితాదేవీ ఉదరమ్ సిమ్హవాహినీ
కటిమ్ భగవతీ దేవీ ద్వావూరూ విన్ధ్యవాసినీ॥
మహాబలా చ జఙ్ఘే ద్వే పాదౌ భూతలవాసినీ
ఏవమ్ స్థితాసి దేవి త్వమ్ త్రైలోక్యరక్షణాత్మికా
రక్ష మామ్ సర్వగాత్రేషు దుర్గే దేవి నమోస్తుతే॥
ఇతి శ్రీ దుర్గాదేవీకవచమ్.

న్నాడు. ఆకలి మొదలైంది. క్యాంటీన్‌లో ఏదైనా తింటే.. వెంటనే జేబు తడుముకున్నాడు. డబ్బుల్లేవ్.. ఉన్న డబ్బంతా ఏర్ బ్యాగ్ కొనడానికే ఖర్చు చేశాడు. ఇప్పుడా ఏర్ బ్యాగ్‌లో కోటి రూపాయలు ఉన్నాయి. దాన్ని అందరి ముందూ ఎలా ఓపెన్ చేయడం? మెల్లగా జిప్ తీసి ఓ బండిల్ తీస్తే? అన్నీ అయిదు వందలు, వెయ్యి రూపాయల బండిల్స్. ఛ..! తనని తిట్టుకున్నాడు.

000

అర్ధరాత్రి రెండు దాటాక, రైల్వే స్టేషన్‌లో బూట్ల శబ్దం వినిపించింది. పోలీసులు అటుయిటూ తిరుగుతున్నారు. కోటి ప్రాణాలు బిక్కుబిక్కుమంటున్నాయి. అయిపోయింది. ఫినిష్.. మటాష్..! తన బ్రతుకు మటన్ కైమా అవుతుంది. బోల్డు స్వగతాలు మొదలయ్యాయి.

వాళ్లు బ్యాంకు రాబరీ గురించే వెతుకుతున్నారా? తన ఏర్ బ్యాగ్ చెక్ చేస్తే..?. అప్పటికే పోలీసులు వరుసగా ప్రయాణికుల లగేజీలు చెక్ చేస్తున్నారు. ఓర్నాయనోయ్.! అయిపోయింది.. శని ఎక్కడా లేదు. తన ఏర్ బ్యాగ్‌లో సైడ్ పోకెట్‌లో వున్నాడు. గట్టిగా కళ్లు మూసుకున్నాడు. తనకు పది అడుగుల దూరంలో పోలీసులు ఉన్నారు. ఆ దూరం మెల్లమెల్లగా తగ్గుతోంది. తొమ్మిది. ఎనిమిది. ఏడు.

కోటి ఓ నిర్ణయానికి వచ్చా డు. కొద్దిగా వెనక్కి జరిగి ఏర్‌బ్యాగ్‌ని చీకట్లో వున్న పొదల్లోకి గిరాటేశాడు. హమ్మయ్య అనుకున్నాడు. ఆరు... అయిదు.. నాలుగు, మూడు.. రెండు. ఒకటి.. సున్న కూడా అయిపోయింది. పోలీసులు కోటిని దాటిపోయారు.

కళ్లు తెరిచిన కోటి తన ముందు నుంచే వెళ్లిపోతున్న పోలీసులను చూసి "వాట్ హేపెండ్...?" అని అడగలేక పక్కన ఉన్నవాడ్ని అడిగాడు.

రైల్వే స్టేషన్‌లో ఓ తీవ్రవాది వున్నాడని, అతను సూసయిడ్ స్క్వాడ్ మనిషి అని ఫోన్ కాల్ వచ్చిందిట. కానీ అది ఉత్తి బెదిరింపు కాలేనని తెలియడంతో వెళ్లిపోయారు. వివరంగా డిటైల్డ్‌గా చెప్పాడతను.


అంటే పోలీసులు వచ్చింది తన కోసం కాదా? ఛ.. ఛ.. తను దొంగతనం చేయడం వల్ల వచ్చిన భయాలు ఇవ్వని అర్థమైంది. వెంటనే కంగారుగా పొదల్లోకి పరుగు తీశాడు. అక్కడి దృశ్యం చూసి అతనికి మతిపోయింది. ఓ నల్లకుక్క ఏర్ బ్యాగ్ లాక్కెళ్తోంది.

"ఒసే కుక్క ముండ..! ఆ బ్యాగ్ నాదే.. చచ్చీ చెడీ దొంగతనం చేసిన కోటి రూపాయలందులో వుందే.!" అని చెప్పాడు కుక్కతో, దానికి కోటి భాష అర్థం కాలేదు. ఐ డోంట్ కేర్ టైప్‌లో పరుగెడుతోంది.

కుక్కతో ఛేజింగు పది నిమిషాలు సాగింది. ఎవడైనా చూస్తాడేమోనన్న భయం. రాత్రి వేళ కావడం వల్ల బ్రతికిపోయాడు. చచ్చీ చెడీ కుక్కను తరిమేసి, దాని నోట్లో వున్న ఏర్ బ్యాగ్‌ని దొరకపుచ్చుకున్నాడు. తెల్లారేవరకూ ఒకటే టెన్షన్.

000

ఇంకా పూర్తిగా తెల్లవారనే లేదు.



కోటి కళ్లు రెడ్ కార్పెట్ పరిచినట్టు ఎర్రబడ్డాయి. గబగబ మొహం కడుక్కొని స్టేషన్ బయట వున్న నాలుగు చక్రాల బండి దగ్గరికి వెళ్లాడు. అంత కన్నా ముందే ఏర్ బ్యాగ్‌లో వున్న బండిళ్లలో నుంచి ఓ అయిదు వందల నోటు పీకాడు.

"ప్లేటు ఇడ్లీ" అన్నాడు అయిదు వందల నోట్ యిస్తూ.

"చిల్లర లేదు" చెప్పాడు హోటలతను.

"పోనీ రెండు ప్లేట్లు యివ్వు" కోటి చెప్పాడు. పది ప్లేట్లు యిచ్చినా చిల్లరలేదు.

"పొద్దున్నే చిల్లర బేరం" విసుక్కున్నాడతను.

మొత్తం అయిదొందల నోటు అతనికే యిచ్చేసి టిఫిన్ చేయడానిక్కూడా రెడీగా ఉన్నాడు. కానీ అదే మాటంటే వాడికి అనుమానం వస్తుందేమోనని ఆగిపోయాడు.

ఈ లోగా ఎవరో భుజం మీద చేయి వేశారు. నేచురల్‌గా ఉలిక్కిపడ్డాడు కోటి. ఆ చేయి మెత్తగా వుండడంతో తల తిప్పాడు.

"నా దగ్గర ఛేంజ్ ఉంది. నా బట్టలు నీ ముందే ఛేంజ్ చేసేస్తా. వస్తావా?" అడిగింది ఓ అమ్మాయి.

వెంటనే అతని కర్థమైంది. కేసు అని. అట్లాంటి వాటిలో బొత్తిగా ఆసక్తి లేకపోవడం వల్ల అక్కడ్నుంచి ఆగమేఘాల మీద బయటపడ్డాడు. కోటి అనబడే కోదండం కోటేశ్వర్రావు.

000

టైమ్ ఎనిమిది దాటుతుండగా ఓ మంచి హోటల్‌లోకి అడుగు పెట్టాడు. ఉప్మా పెసరట్టు, ఇడ్లీ, వడ, పొంగల్, వరుసగా ఆర్డర్ చేసాడు. పెద్ద హోటల్ కాబట్టి చిల్లర సమస్య ఉండదు. అన్న ధీమా వచ్చింది.

ఆ హోటల్‌లో టీవీ కూడా ఉంది. టీవీలో ధనమేరా అన్నింటికీ మూలం అన్న పాట వస్తోంది. కింద వార్తలు స్క్రోల్ అవుతున్నాయి. బక్రా బ్యాంకులో పోయిన కోటి రూపాయలకు సంబంధించిన నోట్ల నంబర్లు స్క్రోల్ అవుతున్నాయి. అంతే కోటి గుండె గుభేలుమంది. కొంతమంది కస్టమర్లు టిఫిన్‌లు చేయడం మాని ఆ నంబర్లు నోట్ చేసుకోవడం గమనించాడు. అన్నింటికన్నా ముఖ్యంగా ఆ హోటలతను కూడా అదే పనిలో ఉన్నాడు.

ఇప్పుడు తను టిఫిన్ చేసి అయిదొందల నోటు యిస్తే? ఆ నంబర్ గుర్తు పడితే.. వెంటనే లేచి బయటకు నడిచాడు.

"సార్... టిఫిన్ ఆర్డర్ చేసి వెళ్లిపోతున్నారేంటి?" సర్వర్ అడిగాడు.

"నాకు మెంటల్ కద. అందుకే వెళ్లిపోతున్నా" అనేసి బయటకు వచ్చాడు కోటి.

000

రాత్రి వరకు పిచ్చపిచ్చగా తిరిగాడు. దొంగతనం చేస్తే పరిస్థితి ఇంత ఘోరంగా వుంటుందని ఊహించలేదు. డబ్బు వున్నా ఖర్చు చేయలేని పరిస్థితి. హాయిగా కష్టపడ్డప్పుడు తృప్తిగా తినేవాడు. భయం.. టెన్షన్ వుండేవి కావు.

పిచ్చెక్కినట్టు అనిపించింది. ఏదైతే అదయింది. బార్‌కు వెళ్లి పీకల్దాకా తాగాలని నిర్ణయించుకున్నాడు వెంటనే బార్ వైపు నడిచాడు. బార్‌లోకి నడిచాడు. "ఒక ఫుల్లు. ఒక ఆఫ్.." ఒక క్వార్టర్ ఆర్డర్ చేశాడు.

# సద్దుల బతకమ్మ-సంతతి గౌరమ్మ

'సరస్వతీపుత్ర' పుట్టపర్తి నారాయణాచార్యులు గారి కుమార్తె నాగపద్మిని గారు. ఆమె విద్యాధికురాలు, కవయిత్రి, రచయిత్రి. వీటికి తోడు ఆలిండియా రేడియోలో కార్యక్రమ నిర్వాహకురాలు. బహుముఖ ప్రజ్ఞాశాలిని. తెలంగాణ ప్రాంతదేవత 'బతుకమ్మ', రాయలసీమ ప్రాంత దేవత గౌరమ్మ-వీళ్లిద్దరి తాలూకు జానపద గేయాల్ని ఎంతో ఓపికతో సేకరించి, ప్రచురించడం ముదావహం. ఇప్పటికే ఎన్నో జానపద గేయాలు ఆంధ్రదేశంలో కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో, పద్మిని గారు ఒకింత శ్రమించి, ఈ ఆణిముత్యాన్ని గుదిగుచ్చి ప్రచురించినందుకు ఎంతైనా అభినందనీయురాలే! వింజమూరి సీతాదేవి ఈ పుస్తకానికి ముందు మాట రాశారు. ఆమె హైదరాబాద్ రేడియో స్టేషన్‌లో చాలా కాలం జానపద గీతాల శాఖ ప్రొడ్యూసర్‌గా ఉన్న వ్యక్తి. జానపదగీతాల సారమెరిగిన వ్యక్తి.

జానపదగీతాల సేకరణ ఒక ఎత్తు. దాని మీద పరిశోధించడం ఒక ఎత్తు. వలపుపాటల్ని, ప్రేమికుల గీతాన్ని, కాపురాల వింత పోకడల్ని, జానపదుల జీవనశైలుల్ని, స్త్రీల జానపదగీతాల్ని, ఇటు రాయలసీమ, అటు తెలంగాణ జిల్లాలలో ఎంతో శ్రమకోర్చి సంపాదించిన వాటిని, ఒక క్రమంలో అచ్చు వేశారు. పోరడు, జర, పట్టిండు వంటి తెలంగాణా మాండలికాలతో వున్న పాటలు చక్కని దేశీయముద్రను కలిగి ఉన్నాయి. లోగడ బి. రామరాజు, గోపులింగారెడ్డి, కన్నడరాష్ట్రంలో ఉన్న ఆర్.వి.ఎస్. సుందరం ఈ సాహిత్యంపై ఎంతో కృషి చేశారు.

**సంకలనకర్త: పుట్టపర్తి నాగపద్మిని,**
**పేజీలు: 102.**
**వెల: రు. 60.00**
**ప్రతులకు: నవోదయ, కాచిగూడ, హైదరాబాద్, విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు.**

రాయలసీమ నుంచి ఎక్కువగా ఈ సాహిత్యం గురించి అధ్యయనం చేసినవారు, బహుగీతాల్ని ప్రసారం చేయించి, ప్రచురణ ద్వారా ఆ గీతాలకు ఓ వెలుగు చూపిన వ్యక్తి నాగపద్మిని. లాలిపాట, గొబ్బిపాట, అత్త కొడుకు బావ మీద పాట, సెంద్రీ, తులసి, గంగమ్మ, కోలాటం, తుమ్మెద, గౌరమ్మ, కోతల, కలుపుపాటలు, దిగు దిగు నాగన్నా (పాము), మరదల యాదమ్మ వంటివి ఎన్నో విలక్షణమైనవి, ఈ సంపుటిలో అగుపిస్తాయి. ఏది ఏమైనా నాగపద్మిని గారిది మంచి ప్రయత్నం.

**డాక్టర్ మంతెన**

అతని పక్క టేబుల్ దగ్గర నలుగురు కూచొని మాట్లాడుకుంటున్నారు.

000

తరమనం జనాన్ని, పోలీసులకు ఆఖరికి బ్యాంకు దొంగతనం చేసిన దొంగ వెధవనీ భలే బక్రాలను చేశాం" ఒకడంటున్నాడు.

"అంతేనంటావా?" మరొకడు వాగుతున్నాడు.

"లేకపోతే.. జనం నమ్మరు. నమ్మిన వాళ్లనే కదా మోసం చేయాలి. చేశాం. అసలు డబ్బు తీసేసి.. ఆ అసలు డబ్బు స్థానంలో నకిలీ కరెన్సీ పెట్టాం. వాటిని మనమే దోపిడీ చేయించి, ఆ నెపం దోపిడీ దొంగల మీద పెడదామనుకున్నాం. పూర్ దొంగా.. దొంగలో ఆ నకిలీ కరెన్సీ తీసుకువెళ్లారు. ఇప్పుడు పోలీసుల దృష్టి ప్రజల దృష్టి దోపిడీ దొంగల మీద పడుతుంది. వాళ్లు వాళ్లు పీక్కు ఛస్తారు. మనం సేఫ్!" మూడవ వాడు వాగుతున్నాడు నాలుగో రౌండ్‌లో...

000

కోటికి తల తిరిగిపోయింది. ఆర్డర్ చేసిన మందు రాకుండానే కిక్కు తలకెక్కి, బద్ధకం అటకెక్కి బుద్ధి మెదడు కెక్కి, మంచితనం బయటకొచ్చి పోలీసులకు ఫోన్ కొట్టాడు. తను దొంగిలించిన నకిలీ కరెన్సీ ఆ నలుగురూ మాట్లాడుకునే టేబుల్ కింద పెట్టాడు. ఆ తర్వాత మెల్లగా జారుకున్నాడు.

000

పోలీసు లొచ్చారు, బ్యాంకు డైరెక్టర్లను, చైర్మన్‌ని పట్టుకున్నారు. నలుగుర్నీ తలా నాలుగు పీకులు పీకితే, అసలు విషయాన్ని భళ్లున కక్కేస్తారు. ఆ పోలీసోళ్లు మంచోళ్లు. కోటి అనబడే కోటేశ్వర్రావ్‌ని, అతను చేసిన కోటి రూపాయల దొంగతనాన్ని మరిచిపోయారు.

ఇప్పుడు కోటి అదే బార్‌లో బుద్ధిగా బేరర్‌గా చేరాడు.

దొంగతనం చేసి చస్తూ భయంతో బ్రతకడం కన్నా శ్రమ పడి సాధించడమే బెటరనుకున్నాడు. పార్ట్ టైమ్‌లో తన బుర్రకు పదును పెట్టుకుంటున్నాడు. తన ప్రతిభను పెంచుకుంటున్నాడు.

'కె3' అంటే.. కో అంటే కోటి ప్లస్ కోటి కష్టాల్ అని అర్థమైంది. కనుక కె3 కు కొత్త నిర్వచనం చెప్పుకున్నాడు.

'కె' అంటే కష్టపడు. కె అంటే కృషి చేయి. అప్పుడు కష్టపడి.. కృషి చేస్తే నువ్వే 'కింగు'వి అని.


ఏదో ఓ రోజు కోటి.. కోటేశ్వర్రావ్ అవుతాడు. 'కోటీ'శ్వర్రావు అవుతాడు ఇటీజ్ ట్రూ.

000

(అంకితం: ఈ కథ చదివి బ్యాంకుకు కన్నం వేయాలన్న ఆలోచన మానుకునే మంచి దొంగలకు..)

## స్వీకారం

**గిజూభాయి సమగ్రసాహిత్యం1**
గుజరాతీమూలం: గిజూభాయిబధేకా.
తెలుగు: ఏ.జి. యతిరాజులు.
పేజీలు: 262. వెల: రు. 80.00.



గిజూభాయి సమగ్రసాహిత్యం—2
గుజరాతీమూలం: గిజూభాయి బధేకా. తెలుగు: వై. రాజీవ, ఏ.జి. యతిరాజులు. పేజీలు: 223. వెల: రు. 80.00.



**గిజూభాయి సమగ్రసాహిత్యం3**
గుజరాతీమూలం: గిజూభాయిబధేకా. తెలుగు: ఏ.జి. యతిరాజులు. పేజీలు: 283.
వెల: రు. 80.00.
పై మూడు పుస్తకాల ప్రతులకు: ప్రజాశక్తి బుక్ హౌస్, 1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-500020.

